తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
26 ఫిబ్రవరి 2025
పేజీలు : 08



## వేసవి దృష్ట్యా రక్షణ ఏర్పాట్లను పూర్తి చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

2లో...



## రంగసాయిపేటలో చికెన్, ఎగ్ మేళా

- 200 కేజీల చికెన్, 2 వేల కోడిగుడ్ల పంపిణీ
- బర్డ్ ఫ్లూ పై ప్రజలకు అవగాహన

2లో...





# శివరాత్రి వేడుకలకు ఆలయాలు ముస్తాబు

## కాళేశ్వరం, కోటగుళ్లలో ఏర్పాట్లు పూర్తి..

- రెండు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించనున్న కార్యక్రమాలు..
- విద్యుత్ దీపాలంకరణలతో వెలుగులు విరజిమ్ముతున్న శైవక్షేత్రాలు..
- భక్తులకు ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు..

శివరాత్రి వేడుకలకు శైవ క్షేత్రాలు ముస్తాబయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం తోపాటు, గణపురం మండల కేంద్రంలోని కోటగుళ్లలో అంగరంగ వైభవంగా శివరాత్రి వేడుకలను నిర్వహించేందుకు నిర్వాహకులు కట్టుదిడ్డమైన చర్యలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు తగిన ఏర్పాట్లు చేశారు. శివరాత్రిని పురస్కరించుకొని శైవక్షేత్రాలన్నీ విద్యుత్ దీపాలంకరణలతో కాంతులీనుతున్నాయి. మూడు రోజులపాటు నిర్వహించే ఈ వేడుకల సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడనున్నాయి.

*- జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):*

దక్షిణ కాశీగా పేరొందిన, ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వర - ముక్తీశ్వర స్వామి దేవస్థానం మహా శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని సరిహద్దు ప్రాంతమైన కాళేశ్వరంలో వేడుకలు అత్యంత వైభవంగా జరుగనున్నాయి. గతంలో మాదిరిగానే ఈ సారి కూడా శివరాత్రి వేడుకలకు తెలంగాణ రాష్ట్రం సహా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి సుమారు 4 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశాలున్నాయని, అందుకు తగినవిధంగా భక్తులకు ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ నెల 25న ప్రారంభమై 27 వరకు మిగతా 2లో..





# ఎరువుల కొరత రాకుండా చూడాలి

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఎరువుల కొరత రాకుండా రైతులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాంసాయి ఫెర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్, జంగేడులోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఎరువుల దుకాణాన్ని ఆయన ఆకస్మికంగా మిగతా 2లో..



## ప్రధాన రహదారిపై ఇంత నిర్లక్ష్యమా?

- రోడ్డుపై ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు?

**నిర్మల్ పట్టణం, ఫిబ్రవరి 24, (జనం సాక్షి) :** నిర్మల్ పట్టణంలోని ఈద్గం చౌరస్తా నుండి సిద్దాపూర్ రోడ్ వరకు కరెంట్ స్తంభాలు తీసివేసి ఎలక్ట్రికల్ టవర్స్ నిర్మిస్తున్నారు.. ఈ ఎలక్ట్రికల్ టవర్ ప్రధాన రహదారిని ఆనుకొని నిర్మాణం చేస్తున్నారు.. అందుకోసం తవ్వకాలు జరిపిన అనంతరం తీసిన మొరం మట్టిని ప్రధాన రహదారిపై పోశారు.. ప్రధాన రహదారి కాస్త వన్వే రహదారిగా మారిపోయింది. దీంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు కోరుతున్నారు.. పట్టణ పరిసర గ్రామ ప్రాంత మిగతా 2లో..







# శివరాత్రి వేడుకలకు ఆలయాలు ముస్తాబు

ఈ ఉత్సవాలు జరుగనుండగా ఇప్పటికే రంగురంగుల విద్యుద్దీపాలతో ఆలయాన్ని అలంకరించారు.

అదేవిధంగా శివరాత్రి సందర్భంగా ఉపవాసాలు, జాగారాలు ఉండే భక్తుల కోసం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు స్థానికంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం హనుమాన్ గుడి సమీపంలోని ఖాళీ స్థలాన్ని పార్కింగ్ కోసం కేటాయించనున్నారు. వీఐపీలకు మాత్రం దేవస్థానం పక్కనే ఉన్న ఖాళీ స్థలాన్ని పార్కింగ్ కోసం కేటాయించారు. దివ్యాంగుల కోసం నేరుగా గోదావరి నది వద్దే వాహన పార్కింగ్‌కు నిర్వాహకులు అవకాశం కల్పించారు.

**గణపురం కోటగుళ్లలో పగడ్బందీ ఏర్పాట్లు..**



మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలకేంద్రంలో గల కోటగుళ్లలో నిర్వాహకులు పగడ్బందీ ఏర్పాట్లు చేశారు. కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నుండి గురువారం వరకు ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. అత్యంత వైభవంగా శివ కళ్యాణ మహొత్సవం జరగనుంది. శివరాత్రి మహా జాగరణ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. శివరాత్రి పర్వదినం అనంతరం తెల్లవారి స్వామివారికి మహా అన్నపూజ, ఆదివారం సాయంత్రం శివపార్వతుల ఊరేగింపు గ్రామోత్సవం నిర్వహించనున్నారు. శివరాత్రి సందర్భంగా ఆలయంలో శివరాత్రి జాగరణకు వచ్చే భక్తుల కోసం ఆలయ ప్రాంగణంలో పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు కల్పించారు.

## ఫోటోగ్రాఫర్ శ్రీకాంత్ కు నివాళులు

**నడికూడ, ఫిబ్రవరి 25 (జనం సాక్షి):** హనుమకొండ జిల్లా నడికూడ మండలం నార్లపూర్ కు చెందిన ఫోటోగ్రాఫర్ శ్రీకాంత్ ఇటీవల గుండెపోటుతో మరణించగా మంగళవారం రోజున జిల్లా ఫోటోగ్రాఫర్ యూనియన్ ఉపాధ్యక్షుడు మయూరి రవీందర్ రెడ్డి నివాళులర్పించారు. శ్రీకాంత్ ఆకస్మిక మృతి కి జిల్లా సంఘ%శీ% తరుపున ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజర్ కొడపాక భాస్కర్, పరకాల అవుట్డోర్ అధ్యక్షులు కనుకుంట్ల కృష్ణ, కార్యదర్శి రాజు, సభ్యులు బొమ్మ శ్రీను, పట్టాభి రామయ్య, పిట్ట తిరుపతి, అశోక్ ,సతీష్ ,అఖిల్, రాంబాబు, బాపిరెడ్డి రాజు, పాషా, దొమ్మటి శ్రీను, శివ, కార్తీక్ ,వంశీ ,రమేష్, మూర్తి, కుమార్, వినయ్, రవి, సుమన్ ,చిరంజీవి ,గోపి, వంశీ, దేవేందర్ పాల్గొన్నారు.



## విజయ హై స్కూల్లో బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలు

**నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలను స్థానిక విజయ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ జ్యోతి మాట్లాడుతూ మహిళలపై జరిగే అఘాయిత్యాలను ఎలా ఎదుర్కోవాలో, చైల్డ్ మ్యారేజెస్ చైల్డ్ లేబర్ గురించి అలాగే మొబైల్ ఫోన్స్ ఉపయోగించడం వల్ల కలిగే లాభ నష్టాలను వివరించారు. ఫైనాన్స్ లిటరసీ శైలజ మాట్లాడుతూ విద్యార్థులు నిత్య జీవితంలో ఉండవలసిన ఆహారపు అలవాట్లు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి పాఠశాల ఎగ్జిక్యూటివ్ మెంబర్ సీరమ్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు రవికుమార్, అంజలి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

**ఖానాపూర్ ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని వార్డులలో వార్డుల వారీగా స్థానిక నాయకులు, కార్యకర్తలు కరపత్రాలను పంపిణీ చేశారు. పట్టణంలోని 5వ వార్డులో నిర్వహించిన ఇంటింటా ప్రచారంలో స్థానిక నాయకుడు పరిమి సురేష్ పాల్గొనగా ఆయా కాలనీలలో కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# వేసవి దృష్ట్యా రక్షణ ఏర్పాట్లను పూర్తి చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** రానున్న వేసవి దృష్ట్యా సంబంధిత శాఖల అధికారులు ప్రజలను వడగాలుల నుండి అప్రమత్తం చేయడంతో పాటు ఆయా శాఖల ఆధ్వర్యంలో రక్షణ ఏర్పాట్ల ను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో రానున్న వేసవి కాలానికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ పై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖలు వేసవిలో తీసుకోవాల్సిన చర్యలు, ప్రజలకు కల్పించాల్సిన అవగాహన అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఆరోగ్య ఉప కేంద్రాలలో ఐదు వందల వరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించాలన్నారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు, షెడ్ నెట్లను ఏర్పాటు చేయాలన్నారు. పరిశ్రమల వద్ద చలివేంద్రాలని ఏర్పాటు చేయాలని, కూలీలకు ఓఆర్ఏస్ ప్యాకెట్లను అందజేయాలన్నారు. నగర పరిధిలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని, తగిన ఏర్పాట్లను సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఆరోగ్య సంరక్షణ సూత్రాలను తెలిపే విధంగా విద్యార్థులకు అవగాహన కల్పించాలని విద్యా శాఖ అధికారులకు తెలియజేశారు. సమావేశం అనంతరం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వడగాలుల నుండి సంరక్షణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిఆర్డీవో శ్రీనివాస రావు, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ విజయ్ కుమార్, వైద్య విధాన పరిషత్ ఆర్ఎంవో డాక్టర్ బాలకృష్ణ, ఎన్సిడి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అహ్మద్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, మిషన్ భగీరథ ఈఈ రామాంజనేయులు, మున్సిపల్ ఆరోగ్య అధికారి డాక్టర్ రాజేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో తెలంగాణా కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ , మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మద్దతుగా మావల మండలంలోని మావల గ్రామంలో, ఆదిలాబాద్ పట్టణంలోని 12వ వార్డు న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నరేందర్ రెడ్డి తన ఎన్నో విద్యాసంస్థల్లో వేలాదిమందికి విద్యను అందించి వారి ఉన్నత స్థితికి బాటలు వేయడం జరిగిందని అన్నారు.ఆయన గతంలో ప్రజల కోసం చేసిన సేవలను, భవిష్యత్తులో అమలు చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అయన అభ్యర్థిత్వం ప్రజా సంక్షేమానికి అనుకూలమని అన్నారు. అలాగే, యువత హక్కుల పరిరక్షణ, అభివృద్ధి కార్యక్రమాలకు పట్టం కట్టే నాయకుడిగా నరేందర్ రెడ్డి గారిని ప్రజలు ఆదరించాలని



తద్వారా పట్టభద్రులకు ప్రభుత్వ పక్షాన అండగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మావల మండలాధ్యక్షుడు ధర్మపురి చంద్రశేఖర్, మావల యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు వేముల, వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, అడెల్లు, లక్ష్మన్న, దినేష్, హక్కిపలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుగ్గ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 25, (జనంసాక్షి) :** బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ బుగ్గ రాజరాజేశ్వర స్వామిని మంగళవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే దంపతులు గడ్డం రమ - వినోద్ దంపతులు దర్శించుకున్నారు. స్వామి వారి కళ్యాణానికి ఎమ్మెల్యే దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఎమ్మెల్యే దంపతులను ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు ఘన స్వాగతం పలికారు. బుగ్గ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే దంపతులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ



సభ్యులు, వేద పండితులు ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ మహాశివరాత్రి బుగ్గ జాతర సందర్భంగా స్వామి వారి దర్శనానికి వస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. బుగ్గ జాతర సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ సూరిబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచందర్, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## రంగసాయిపేటలో చికెన్, ఎగ్ మేళా

- 200 కేజీల చికెన్, 2 వేల కోడిగుడ్ల పంపిణీ
- బర్డ్ ఫ్లూ పై ప్రజలకు అవగాహన

**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** వెంకాబ్ కంపెనీ అండ్ నెక్ ఆధ్వర్యంలో దివ్య చికెన్ సెంటర్ వద్ద యజమాని కొండ్రెడ్డి నవీన్ రెడ్డి సౌజన్యంతో మంగలవారం సాయంత్రం వరంగల్ గవిచేర్ల క్రాస్ రోడ్డు వద్ద చికెన్, ఎగ్ మేళ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు బర్డ్ ఫ్లూ పై అవగాహన కల్పించేందుకు నిర్వాహకులు ఉచితంగా 2000గుడ్లు,200 కేజీల చికెన్ వంటకాలను పంపిణీ చేశారు.70 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద ఉడికించడం వల్ల వైరస్ పూర్తిగా నాశనం అవుతుందని,తినడం వల్ల ఎలాంటి ఇబ్బంది, అనారోగ్యం ఉండదని తెలిపారు.ఈ కార్యక్రమంలో నెక్ జోన్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, వేంకాబ్ మేనేజర్ వెంకటేష్,మార్కెటింగ్ మేనేజర్ కనకం రాజు,ఉద్యోగులు,దివ్య చికెన్ సెంటర్ యజమాని నవీన్ రెడ్డి, జి.కరుణాకర్ రెడ్డి, మండల పరశురాములు, కె రవీందర్, మరియు ట్రేడర్లు,పౌల్ట్రీ రైతులు ,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఎరువుల కొరత రాకుండా చూడాలి

తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లు పరిశీలించిన ఆయన, రైతుల అవసరాలకు తగినంత నిల్వలు అందుబాటులో ఉంచాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం 1950 టన్నుల యూరియా డీలర్ల దగ్గర, 650 టన్నులు మార్కెఫెడ్ వద్ద అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. రానున్న వారం రోజుల్లో అదనంగా 2 వేల టన్నులు జిల్లాకు రానున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 315 ప్రైవేట్ ఎరువుల దుకాణాలు, 57 ప్రభుత్వ దుకాణాల ద్వారా ఎరువుల విక్రయం జరుగుతోందని వివరించారు. ఎరువుల సరఫరా ఆధార్ నమోదు ప్రకారం మాత్రమే జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రోజువారీ విక్రయాలను సమీక్షించి, అవసరాన్ని బట్టి ఎరువుల కేటాయింపులు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా టాస్క్ ఫోర్స్ టీములు ఎరువుల దుకాణాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, భూపాలపల్లి మండల వ్యవసాయాధికారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిపై ఇంత నిర్లక్ష్యమా?

రైతులు, పాల వ్యాపారులు, మార్కెట్ నిర్వాహకులు ఉదయం 3 గంటల నుంచి పట్టణానికి ఆ రహదారిపై రాకపోకలు నిర్వహిస్తుంటారు.. రాత్రిపూట వస్తున్న క్రమంలో గమనించక ఈ 15 రోజుల్లో ఎన్నో ప్రమాదాలు జరిగాయి.. ఇంకా జరుగుతూనే ఉన్నాయి.. ఈ రహదారి నీ ఆనుకొని విన్నర్స్ హై స్కూల్, ఆల్ఫోర్స్, శ్రీ చైతన్య హై స్కూల్, లాంటి పాఠశాలలు ఉండటంతో పాఠశాల పిల్లలకు, పాఠశాలలకు సంబంధించిన వాహనాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.. ఎలక్ట్రికల్ టవర్స్ కోసం తవ్విన మొరంను రోడ్డుపై వేసి అలాగే వదిలేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇకనైనా నిర్లక్ష్యం వీడి సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు..

# శివరాత్రి వేళ ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్ అంక్షలు

- **ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ**



**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పూజల నిమిత్తం భక్తులు తమ వాహనాల్లో వేయిస్తంభాల గుడికి వేలాది గా తరలివస్తారని, ఆలయం దగ్గర పరిసరాలలో ఎలాంటి పార్కింగ్ స్థలాలు లేవని, భక్తులు సాధ్యమైనంత త్వరగా ఆలయానికి చేరుకుని దర్శనం చేసుకోవాలనే ఉద్దేశ్యం తో ట్రాఫిక్ రాకపోకలను క్రమబద్ధీకరణ చేయనున్నామని ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ తెలిపారు. ములుగు రోడ్ నుండి వేయిస్తంభాల గుడి వైపు వచ్చే భక్తుల వాహనాలను అలంకార్ జంక్షన్ వరకు మాత్రమే అనుమతిస్తారని తెలిపారు. హన్మకొండ చౌరస్తా నుంచి వచ్చే భక్తుల వాహనాలను అమృత జంక్షన్ వరకు మాత్రమే అనుమతిస్తారని, భక్తులు ఇది గమనించి తమ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అలాగే ములుగు రోడ్డు నుండి వేయిస్తంభాల గుడి వైపు వచ్చే సాధారణ వాహనాలు టూవీలర్స్, ఆటోలు, కార్లు మొదలగు వాహనాలు అలంకార్ సెంటర్, కాపువాడ, బాలంజినేయ స్వామి దేవాలయం మీదుగా ప్రయాణించాలని, అలంకార్ సెంటర్ నుండి బాలాంజినేయస్వామి దేవాలయం వరకు ( కాపువాడ వైపు)రోడ్ కి రెండు వైపులా ఎటువంటి వాహనాలు పార్కింగ్ చేయరాదని, రిపేరింగ్ వాహనాలను రోడ్ పై రిపేర్ చేయరాదని, ఈ మార్గంలో ఇతర తోపుడు బండ్లు కూడా అనుమతించబోమని తెలిపారు. బాలాంజినేయ దేవాలయం నుంచి కాపువాడ వైపు ఎటువంటి వాహనాలు అనుమతించబడవని, హన్మకొండ చౌరస్తా నుండి వేయిస్తంభాల గుడి వైపు ప్రయాణించే సాధారణ వాహనదారులు, అమృత జంక్షన్ నుండి యాదవనగర్ మీదుగా వెళ్లాలని సూచించారు. వేయిస్తంభాల ఆలయ పరిసర ప్రాంతాలలోని మెయిన్ రోడ్డులో వాహనాలను పార్కింగ్ చేయరాదని, ఈ ఆంక్షలు 26-2-2025 ఉదయం 3 గంటల నుండి 27-2-2025 మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగుతాయని తెలిపారు. ఈ మార్గంలో ప్రయాణించే వారు ఇతర ఆల్టర్నేటివ్ రోడ్లలో ప్రయాణించి తమ గమ్య స్థానాలకు చేరుకోవాలని ట్రాఫిక్ ఏసిపి తెలిపారు.



## పులి సరోత్తమ్ రెడ్డిని గెలిపించండి

- **బిజెపి నేత సంతోష్ కుమార్**

**పరకాల, ఫిబ్రవరి 24 (జనం సాక్షి):** భారతీయ జనతా పార్టీ బలపరిచిన నల్గొండ- వరంగల్- ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా పులి సరోత్తం రెడ్డి కి మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ ఉపాధ్యాయులను కోరారు. సోమవారం పరకాల మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పరకాల లోని వివిధ విద్యాసంస్థల్లో విధులు నిర్వహిస్తున్న ఓటర్లను కలసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులి సరోత్తం రెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా మూడున్నర దశాబ్దాలకు పైగా అనుభవమున్న వారని, ఆది నుండి ఉపాధ్యాయుల సమస్యల గురించి గళం ఎత్తుతూనే ఉన్నారని, జీవో 317 వలన ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంతి లాల్,పరకాల పిఏసిఎస్ చైర్మన్ చందుపట్ల రవీందర్ రెడ్డి, బిజెపి నాయకులుసంగా పురుషోత్తం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ బూత్‌ల పరిశీలన

**పరకాల రూరల్, ఫిబ్రవరి 24 (జనం సాక్షి):** పరకాల నియోజకవర్గంలోని పరకాల నడికుడ మండలాల్లో 27వ తేదీన జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పరకాల బూత్ నెంబర్ 27, నడికుడ బూత్ నెంబర్-29 లను సోమవారం ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో డిసిపితో పరకాల, నడికూడ తాసిల్దార్లు, పరకాల సిఐ క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## క్రికెట్ టీంకు జెర్సీ పంపిణీ



**పరకాల, ఫిబ్రవరి 25 (జనం సాక్షి):** పరకాల పట్టణానికి చెందిన మైనారిటీ యువకుల గ్రీన్ టైగెర్స్ క్రికెట్ టీం కు మాజీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి. అలీ ఆధ్వర్యంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షలు కట్కూరి దేవేందర్ రెడ్డి లు జెర్సీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లక్కపేట మాజీ సర్పంచ్ అల్లం రఘునారాయణ, పరకాల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, పరకాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగారాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకుల గుడెల్లి సదన్, ఉడుత సంపత్ ,దాసు, డాక్టర్ రోహిత్, వెంకటేష్ రాకేష్ లు పాల్గిన్నారు.

## గణితం, సైన్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో సిద్ధార్థ విద్యార్థుల ప్రతిభ

- **అభినందించిన చైర్మన్ కంది గోపాల్ రెడ్డి**



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 25 (జనం సాక్షి):** శ్రీనివాస రామానుజన్ రాష్ట్రస్థాయి గణిత సైన్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో సిద్ధార్థ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జిల్లా స్థాయిలో పథకాలను సాధించినట్లు పాఠశాల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి మంగళవారం తెలిపారు. హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి పి. శశాంక్ గణితంలో రాష్ట్రస్థాయి 4వ ర్యాంకు, 5వ తరగతి విద్యార్థి ఇ.లక్ష్మీ త్రిపుర రాష్ట్ర స్థాయి 6వ ర్యాంక్, ఎనిమిదవ తరగతి విద్యార్థి జి.సిద్ధార్థ గణితంలో జిల్లా 2వ ర్యాంకు, ఏడవ తరగతి విద్యార్థి కె. ఆది ముఖేష్ సైన్స్ లో జిల్లా 3వ ర్యాంక్, జిల్లాస్థాయి కన్సోలేషన్ విభాగంలో ఎ.సంతోష్, ఎమ్.ధరణి ప్రియ, ఎమ్.సింధు, ఎస్.జస్వంత్ పి.వైశాలి, వి.శ్రీజ ఉత్తమ ప్రతిభ కనబరిచి పథకాలు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి, ఎస్ఆర్ఎఫ్ కోఆర్డినేటర్ వల్ల వేణు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**పరకాల, ఫిబ్రవరి 25 (జనం సాక్షి):** ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్,, మెదక్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఉట్కూరి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్‌తో కలిసి, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మంగళవారం కమలాపూర్ మండలం గూడూరు, కమలాపూర్, ఉప్పల్ గ్రామాలలో ఇల్లందకుంట మండలం మర్రిపల్లిగూడెం, మల్యాల, లక్ష్మాజీపేట,కనగర్తి గ్రామాలలో జమ్మికుంట మండలం మడిపల్లి జమ్మికుంటలలో విస్తృతంగా పర్యటించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పట్టభద్రుల సంక్షేమం

- **టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య**



**పరకాల, ఫిబ్రవరి 25 (జనం సాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పట్టబద్రులకు న్యాయం జరుగుతుందని, పదేళ్లు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్, బిజెపి పార్టీలు నిరుద్యోగుల విషయంలో అన్యాయం చేశారని టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య అన్నారు. తోగుట మండలం రాంపూర్ కేంద్రంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెదక్ - నిజామాబాద్ -కరీంనగర్ - ఆదిలాబాద్ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను దొమ్మటి సాంబయ్య కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- **టియూఎఫ్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్**
- **సిఎం రేవంత్ రెడ్డి కి పోస్టు కార్డులతో విన్నపం**



**మల్హర్, ఫిబ్రవరి 25(జనంసాక్షి) :** అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని కోరుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచెర్ల లో మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య ఆధ్వర్యంలో టియూఎఫ్ ఫోరం నాయకులు సీఎం రేవంత్ రెడ్డికి పోస్టుకార్డులను పోస్టు చేశారు. తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ఫోరం తలపెట్టిన పోస్టు కార్డుల ఉద్యమంలో భాగంగా నాయకులు తాడిచెర్ల పోస్టుపీస్ నుండి సీఎం రేవంత్ రెడ్డికి పోస్టు కార్డులు వేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్ మాట్లాడాతూ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.25 వేలు ఫించన్ ఇవ్వాలన్నారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలన్నారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి రూ.10 వేల కోట్ల బడ్జెట్ కెటాయించాలని ఉచిత బస్సు, ట్రైన్ పాసులివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి బోయిని రాజయ్య యాదవ్, మండల అధ్యక్షులు బూడిద సతీష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఇనగాల ట్రస్టు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**పరకాల, ఫిబ్రవరి 25 (జనం సాక్షి):** పరకాల నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ పరిధిలోని స్థంబంపల్లిలో ఇనగాల ఛారిటబుల్ ట్రస్టు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో ఆకుల మధు ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, ఇనగాల చారిటబుల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ డా. వివేకానంద రెడ్డి హాజరయ్యారు. క్యాంపును నిర్వహించిన ఆకుల మధును కుడా ఛైర్మన్ అభినందించారు. రక్తదానానికి మంచి స్పందన రావడం, యువకులు పాల్గొని రక్తదానం చేయటం ఆనందంగా ఉందన్నారు. మీరు ఇచ్చే ప్రతి రక్తపు బొట్టు మరొకరి జీవితాల్లో సంతోషాన్ని నింపుతుందని తెలిపారు. రక్తదానంతో ఆపదలో ఉన్న వారికి ప్రాణ దాతలం అవుతామని అన్నారు.

# శాంతిఖనిగని ఓపెన్ కాస్ట్ పుకార్లను నమ్మకండి

● మందమర్రి ఏరియా జీఎం దేవేందర్



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 25, (జనంసాక్షి):** బెల్లంపల్లి శాంతిఖనిగని ఓపెన్ కాస్ట్ పుకార్లను నమ్మవద్దని మందమర్రి ఏరియా జీఎం దేవేందర్ అన్నారు. మంగళవారం ఆయన బెల్లంపల్లి పట్టణంలోని పాత జీఎం కార్యాలయంలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు మార్చ్ 3న శాంతిఖనిగని లాంగ్వాల్ ప్రాజెక్టు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకు సమీప గ్రామాల ప్రజలు, రైతులు మద్దతుగా నిలవాలని కోరారు. 1954వ సంవత్సరంలో ప్రారంభించబడ్డ శాంతిఖనిగని 2006వ సంవత్సరంలో పర్యావరణ అనుమతులు పొంది 681.23 హెక్టార్ల విస్తీర్ణంలో 1.167 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో కొనసాగుతున్నట్లు చెప్పారు. ఈ భూగర్భ గని కార్యకలాపాల నిర్వహణ కోసం ఎక్కడ అదనపు భూమి అవసరం లేదని తెలిపారు. 2018 ఏప్రిల్ 6 న కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ ప్రకటించిన నియమావళి ప్రకారం పర్యావరణ అనుమతులు తీసుకునేందుకు ఈ ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్నట్లు తెలిపారు. ఇందుకోసం తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నిజామాబాద్, మంచిర్యాల జిల్లా కలెక్టర్ అనుమతులు పొందినట్లు జిఎం దేవేందర్ చెప్పారు. భవిష్యత్తులో లాంగ్ వాల్ ప్రాజెక్టు కొనసాగాలంటే గని సామర్థ్యం 14. 34 హెక్టార్లు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. శాంతిఖనిగని లాంగ్వాల్ ప్రాజెక్టు ఒక భూగర్భ గని మాత్రమే అని చెప్పారు. దీని ద్వారా 9 మిలియన్ టన్నుల బొగ్గును వెలికి తీసే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. బెల్లంపల్లి పట్టణానికి ఉజ్వల భవిష్యత్తు ఉండాలంటే శాంతిఖని గని లాంగ్ వాల్ ప్రాజెక్టును విస్తరింపజేయాలని సూచించారు. అండర్ గ్రౌండ్ విధానంలోనే లాంగ్వేజ్ టెక్నాలజీ ఉపయోగించి శాంతిఖని గని జీవిత కాలాన్ని పెంచుకునే అవకాశం ఉందన్నారు. కొద్ది రోజులుగా శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ఓపెన్ కాస్ట్ గనిగా మారబోతుందన్న ప్రచారం జరిగిందని, ఇది వాస్తవం కాదని చెప్పారు. బెల్లంపల్లిలో ఎక్కడ ఓపెన్ కాస్టు చేపట్టే ఆలోచన సింగరేణికి లేదన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో అండర్ గ్రౌండ్ గనులు వచ్చే అవకాశం ఎంత మాత్రం లేదని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో సింగరేణి చాలా సవాళ్లను ఎదుర్కోబోతుందని స్పష్టం చేశారు. శాంతిఖని గని భవిష్యత్తుకు లాంగ్ వాల్ ప్రాజెక్ట్ విస్తరీకరణ ఒక తొలిమెట్టని తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. రూ 3 వేల కోట్లతో లాంగ్ వాల్ ప్రాజెక్ట్ నిర్వహణకు సంబంధించిన అన్ని రకాల పరికరాలను సంసిద్ధం చేసుకునే దిశలో సంస్థ ముందుకు సాగుతున్నట్లు జిఎం వెల్లడించారు. ఈ సమావేశంలో మందమర్రి ఏరియా ఎస్ఓటు జిఎం ఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, శాంతిఖని గని ఏజెంట్ ఖాదిర్, ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోళ్లు నిలిపివేత

**బోథ్ ఫిబ్రవరి 25(జనంసాక్షి) :** శివరాత్రి, ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నేటి నుండి 28 వ తేది వరకు బోథ్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఉన్న కందుల కొనుగోళ్లు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సెంటర్ ఇన్చార్జి గొల్ల స్వామి మంగళ వారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మార్చి 01 వ తేదీ నుండి ఏలాంటి ఆటంకం లేకుండా యధావిధిగా కొనుగోళ్లు కొనసాగుతాయని రైతులు గమనించాలని కోరారు.

## నరేందర్‌రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించండి

**బోథ్ ఫిబ్రవరి 25(జనంసాక్షి) :** ఈనెల 27 న జరిగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి నీ ఎమ్మెల్సీ గా పట్టభద్రులు భారీ మెజారిటీతో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బోథ్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంగయ్య కోరారు. విద్యారంగ, నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి ఆయన ఎంతో కృషి చేస్తారని పేర్కొన్నారు. డైరెక్టర్ గొర్ల రాజు గడ్డల నారాయణ ఉన్నారు.

## నాగపుట్ట దేవాలయం ఉత్సవాలు

**నెరడిగొండ ఫిబ్రవరి25 (జనంసాక్షి):** మండలంలోని బోథ్ ఎక్స్ రోడ్డు పక్కన ప్రకృతి సిద్ధంగా వెలసిన పుట్టను భక్తులు దేవాలయంగా అలంకరించారు. శివరాత్రి పండుగ ఉత్సవాలు నాగదేవత విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం తేదీ 26 ఫిబ్రవరి 2025న బుధవారం రోజున నాగదేవత విగ్రహ ప్రతిష్టాపన,27న గురువారం రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. భక్తులందరూ ప్రతిష్ఠాపన మహోత్సవానికి, అన్నదాన కార్యక్రమమునకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని నాగదేవత కృపకు పాత్రులు కాగలరని వాగ్దరి గ్రామం తోపాటు పలువురు గ్రామానికి చెందిన ఉత్సవ కమిటీ సభ్యులు అన్నదాతలు పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి అంతర్గత ఒప్పందాలు

● పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతుగా బిజెపి డమ్మీ అభ్యర్థి

● బిజెపి,కాంగ్రెస్ కు తప్ప బిఆర్ఎస్ శ్రేణులు ఎవరికైనా ఓటేయండి

● బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు విజిత్ రావు



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** మంచిర్యాల జిల్లాలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో చీకటి ఒప్పందాలు చేసుకున్నారని చెప్పడం విడ్డూరంగా ఉందని, కాంగ్రెస్, బిజెపి పార్టీలే అంతర్గత ఒప్పందాలు చేసుకున్నారని టిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు నడిపెల్లి విజిత్ రావు ఆరోపించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను ఎందుకు నిలపలేదని ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ పార్టీని నేను సూటిగా అడుగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిని మీరు ఎందుకు నిలబెట్టలేదని ప్రశ్నించారు. తెలంగాణలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి కాంగ్రెస్ అంతర్గత ఒప్పందం చేసుకొని ఎన్నికల్లో పోటీకి దిగారని తెలిపారు. అధికార కాంగ్రెస్ పార్టీ ,బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగానే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిని పోటీలో దించలేదని ఆరోపించారు. దానికి బదులుగా కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించడానికి, బిజెపి పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ డమ్మీ అభ్యర్థిని పోటీలో దింపారని ఆయన ఆరోపించారు. నిన్న సీఎం రేవంత్ రెడ్డి మంచిర్యాల పట్టణంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆత్మీయ సమ్మేళనంలో బిఆర్ఎస్ అభ్యర్థులు ఎవరికి ఓటేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీలకు తప్ప ఇతర ఏ అభ్యర్థులకైనా ఓటు వేయాలని ఆయన బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఓడిపోతున్నాడని ఇంటిలిజెన్స్ నివేదిక రావడంతో వెంటనే సీఎం ప్రచారానికి వచ్చాడని తెలిపారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోతే దాని ప్రభావం 48 నియోజకవర్గాల్లో పడుతుందని పేర్కొన్నారు. ఏ గ్రామంలో కాని ఏ మండలంలో కాని ఉచిత బస్ తప్పా ఏ ఒక్క హామీ పూర్తి స్థాయిలో నెరవేర్చలేదని తెలిపారు. దేశంలో 4123 మంది ఎమ్మెల్యేలు ఉంటే ఏ ఎమ్మెల్యే పైన ముఖ్యమంత్రికి గాని ఉపముఖ్యమంత్రికి మా ఎమ్మెల్యే కబ్జాకోర్ అని ఫిర్యాదు చేసిన దాఖలాలు ఎక్కడ లేవని,ఒక మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుపై వందలాది మంది ఫిర్యాదు చేసిన చరిత్ర మీదనే ఎద్దవేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు మాట్లాడుతూ.. ఇప్పుడు ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు నిర్మిస్తున్న స్మశాన వాటిక పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిన ప్రాజెక్ట్ అని అన్నారు. టెండర్ పిలిచినప్పుడు పూర్తి అవగాహనతోని అనేక సార్లు ఆలోచించి, డిస్కస్ చేసి 4.5 కోట్లు నిర్మాణం పూర్తి ఖర్చు అని చేపట్టారు. అదే ప్రాజెక్టు 4.5 కోట్లకు టెండర్ పిలిచిన తర్వాత 12 కోట్లు ఎట్లా అయిందని ప్రశ్నించారు .భూదాన్ భూమిలో నిర్మిస్తున్న స్మశాన వాటిక గోదావరి ఒడ్డున ఉన్న దేవాలయాలకు, భక్తులకు ఇబ్బందిగా మారుతుందని అన్నారు .బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే గోదావరి నది పై అంతర్గాము బ్రిడ్జి నిర్మాణం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు గాదె సత్యం ,బేర సత్యనారాయణ , గుంట జగ్గయ్య,పెర్క సత్తయ్య ,రఫీక్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి భోజన్



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 25, (జనంసాక్షి) :** బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ దాతలు పోతు మానస మురళి మోహన్, నికోడే విజయ, లోహిత్, లక్ష్మి సహకారంతో గర్భిణులకు బాలింతలకు, దయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం - అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ, సేవకులు ఆర్ఎంపి డాక్టర్ పేరం రమేష్, ఆరెల్లి కుమార్, ఎండి యూసఫ్, ఎస్డి జిలాని, ఎస్కె పర్వీన్ తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.

## నర్సరీల నిర్వహణపై ప్రత్యేక దృష్టి

● ఎంపీఓ రత్నాకర్ రావు



**ఖానాపూర్ ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** నర్సరీల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత సిబ్బందిని ఎంపిఓ రత్నాకర్ రావు ఆదేశించారు. మంగళవారం మండలంలోని మేడంపెల్లి నర్సరీని సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి సరఫరా యంత్రాలు పునరుద్ధరణ చేయవలసి ఉంటే ముందుగానే చేయించాలని అన్నారు. ఎంపీఓ వెంట కార్యదర్శుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ ఉన్నారు.

## సమాజానికి దిక్సూచిగా విద్యార్థులు ఎదగాలి

● తహసిల్దార్ సుభాష్ చందర్



**బోథ్ ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** సమాజానికి దిక్సూచిగా విద్యార్థులు ఎదగాలని బోథ్ తహసిల్దార్ సుభాష్ చందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక వేదం ప్రైవేట్ పాఠశాలల ఆధ్వర్యంలో ముందస్తుగా సైన్స్ దినోత్సవం నిర్వహించారు. సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మానవాళి అభివృద్ధికి సైన్స్ ఎంతో దోహద పడిందని సీఐ వెంకటేశ్వర్ రావు అన్నారు.. అనంతరం నర్సరీ నుండి పదవ తరగతి విద్యార్థులు ఏర్పాటు చేసిన మిస్సైల్ రాకెట్స్ బ్లైండ్ స్టిక్ అగ్నిపర్వతం మొదలగు సైన్స్ నమూనాలను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు సంతోష్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి



**బోథ్ ఫిబ్రవరి 25(జనంసాక్షి) :** యువత చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని బోథ్ మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్ అన్నారు. బోథ్ ఎంఎల్ఏ జాదవ్ అనిల్ ఆధ్వర్యంలో పది రోజులుగా నిర్వహించిన ఎమ్మెల్యే క్రికెట్ కప్ తుది పోరులో గెలుపొందిన ఇచ్చోడ జట్టుకు ప్రథమ, బోథ్ జట్టుకు ద్వితీయ బహుమతులు అందజేశారు. క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తుందనీ గెలుపోటములు సమానంగా స్వీకరించాలని అన్నారు.

## ఆలయాన్ని సందర్శించిన ఎస్ఐ



**దస్తూరాబాద్ ఫిబ్రవరి 25 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని గోడిసెర్యాల గ్రామంలో గల శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయాన్ని మంగళవారం స్థానిక ఎస్ ఐ శంకర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి పార్వదినాన్ని పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి వస్తారని ఆలయం చుట్టూ ఉన్న పరిసరాలను, వాహనాలు నిలిపు స్థలాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని నిర్వాహకులు తగు సూచనలు చేసామని తెలిపారు. ఆలయం ఆవరణలో ఎవరైనా అల్లరి చేస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆలయ సిబ్బంది, నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన సోమన్న బ్రహ్మోత్సవాలు

- రాష్ట్ర నలుమూలల నుండి తరలి రానున్న భక్తులు
- బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి





**పాలకుర్తి, ఫిబ్రవరి 25(జనంసాక్షి)** జనగామ జిల్లాలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రమైన పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వరలక్ష్మీ నర్సింహ స్వామి ఆలయం ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయంలో ఐదు రోజుల పాలు జరిగే బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు ఏర్పాటు పూర్తి చేశారు. ఈ నెల 25 నుంచి మార్చి 1 వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలకు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. మహా జాతర బ్రహ్మోత్సవాలు మంగళవారం అంకురార్పన, ధ్వజారోహణ తో ప్రారంభమయ్యాయి, 26న స్వామి వారల కళ్యాణ మహోత్సవం. 27న రథోత్సవం, బండ్లు తిరుగుట, 28 న డోలారోహణం, వసంతోత్సవం, పుష్పయాగం, సదస్యం, పల్లకీ సేవ, మార్చి 1న అగ్ని గుండాలతో ఉత్సవాలు ముగుస్తాయి.

**జాతర ఏర్పాట్లు పూర్తి చేశాం : ఈవో మోహన్ బాబు**

శ్రీ సోమేశ్వరలక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నాం. వరంగల్, జనగామ, తొర్రూరు, సూర్యాపేట డిపోల నుండి పాలకుర్తికి జాతర స్పెషల్ బస్సులు నడిపేందుకు ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టారు. గుట్ట సమీపంలో భక్తులకు నిరంతర త్రాగు నీరు, విద్యుత్ సౌకర్యం, కల్పనకు కృషి చేస్తాం. మరుగుదొడ్లు, మూత్రశాలలు ఏర్పాట్లు చేశాం. గుట పైన భక్తులు దర్శనానికి వచ్చే వారికి క్యూలైన్ల కోసం భారీకేడ్లు ఏర్పాటు చేశాం.



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పండి

- మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్

**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రాన్ని పాలించడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని, 14 నెలల పాలనలోనే అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కిందని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు,మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. మంగళవారం నాడు బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోతామని భయంతోనే నిన్న రేవంత్ రెడ్డి ఒకరోజు మూడు జిల్లాలో పర్యటించి బీజేపీ పార్టీ పై విషం కక్కారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని నిరుద్యోగ యువతను, ఉపాధ్యాయులను, ఉద్యోగులను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా మోసం చేసిందని విమర్శించారు. పట్టభద్రులు , ఉపాధ్యాయులు ఈ నెల 27 న జరిగే ఎన్నికల్లో బిజెపి పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోమాస శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, రఘునాథ్ వెరబెల్లి, గుజ్జుల రామకృష్ణ రెడ్డి, రజనీష్ జైన్, రావుల రామనాథ్, పెద్దపల్లి పురుషోత్తం, తుల ఆంజనేయులు, జోగుల శ్రీదేవి, అమిరిశెట్టి రాజు, పల్లి రాకేష్ మరియు తదితరులు పాల్గొన్నారు



## జాతర ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** బెల్లంపల్లి మండలంలోని బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా జరిగే జాతర ఏర్పాట్లను మంగళవారం మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్ పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పోలీసులకు ఆయన సూచించారు. బెల్లంపల్లి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో జరిగే బుగ్గ జాతరలో బందోబస్తు నిర్వహణ కోసం ఏసీపీ రవికుమార్ నేతృత్వంలో ముగ్గురు సీఐలు, 8 మంది ఎస్ఐలు, 120 మంది పోలీసు సిబ్బందిని నియమించినట్లు డిసిపి తెలిపారు. భక్తులు కూడా పోలీసులకు సహకరించి జాతర విజయవంతానికి సహకరించాల్సిందిగా కోరారు. అనంతరం డీసిపి భాస్కర్, ఏసిపి రవికుమార్ లు శివాలయంలో పూజలు చేశారు. ఆయన వెంట ఏసిపి రవికుమార్, సిఐలు సయ్యద్ అప్జలుద్దిన్, దేవయ్యలతో పాటు తాళ్ల గురజాల ఎస్సై చుంచు రమేష్ ఉన్నారు.

## ఘనంగా చండీయాగం

**బచ్చన్నపేట ఫిబ్రవరి 25 ( జనం సాక్షి):** బచ్చన్నపేట పట్టణ శివారు ఎద్దుగూడెంలో మంగళవారం భక్తాంజనేయ భక్తుడు గురు స్వామి ఎద్దు ప్రభాకర్ ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయ చండీయాగం 220 మంది జంట దంపతులతో ఘనంగా నిర్వహించారు. అనంతరం గురుస్వామి ప్రభాకర్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా ఈ చండీయాగం నిర్వహిస్తున్నామని యాగంలో పాల్గొన్న వారికి ఆ దేవుడు ఎప్పుడు అండగా ఉంటాడని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 25వ తారీకు నాడు ఈ చండీయాగం నిర్వహిస్తామని అన్నారు. జిల్లా నలు దిక్కుల నుండి అధిక సంఖ్యలో భక్తులు వస్తారని, వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**అదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఈమేరకు మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తో కలసి సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల పై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ వచ్చే మార్చి నెల 5 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఇంటర్ పరీక్షలకు మొత్తం 18880 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 31 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయాలకనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో ఎస్.ఈ కు సూచించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేర్చాలన్నారు. పోస్టల్ అధికారులు ప్రశ్నా పత్రాలను జాగ్రత్తగా తరలించాలని, మెడికల్ క్యాంప్ ఏర్పాటు, పరీక్షా కేంద్రాల కు సెల్ ఫోన్ లు అనుమతిలేదని స్పష్టం చేశారు. సెల్ ఫోన్ లు, తదితర పరికరాలు పరీక్షా కేంద్రానికి అనుమతిలేదని ముందుగానే విద్యార్థులకు తెలపాలని ఆన్నారు. పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ఎలాంటి లోటుపాట్లను తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, పోలీస్ బందోబస్తు, తదితర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను ఎగ్జామ్ సెంటర్లలో నియమిస్తూ, ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలనీ అన్నారు. సమీక్షా సమావేశంలో డీఎస్పీ జీవన్ రెడ్డి, డీఐఈఓ రవీందర్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రణీత, పరీక్షల విభాగం గణేశ్, ధన్ రాజ్, శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుక పులి సరోత్తం రెడ్డిని గెలిపించండి



**తొర్రూరు టౌన్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ శాసనమండలి బీజేపీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ ఆద్వర్యంలో తొర్రూరు పట్టణంలో స్థానిక ప్రభుత్వ ,ప్రైవేటు విద్యాసంస్థల్లో విస్తృత ప్రచారం చేశారు. ఈసందర్భంగా బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ గత మూడున్నర దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఉపాధ్యాయ అధ్యాపక విద్యార్థి నిరుద్యోగుల కోసం అనేక ఉద్యమాలు చేసిన పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.డీఎల పేరుతో, పీఆర్సీ, జీవోల పేరుతో ఉపాధ్యాయ అధ్యాపక వర్గాలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కారు, నిరుద్యోగ బ్రృతి ఇస్తామని హామీ ఇచ్చి పదిహేను నెలలు పూర్తయినా ఇంత వరకూ ఆ హామీ గురించి ఆలోచన కూడా చేయడం లేదని రేపు జరుగబోయే శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల మండల కన్వీనర్ పల్లె కుమార్, బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్ , జిల్లా నాయకులు వివిధ మోర్చాల బాధ్యులు గడల శేఖర్,చెన్నోజు విజయ్ కుమార్,నూకల నవీన్,కుమ్మరికుంట్ల శివ, పప్పుశెట్టి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనతోనే దేశాభివృద్ధి

- తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నరసింహ స్వామి

**నస్పూర్, ఫిబ్రవరి 25, (జనంసాక్షి):** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని సీతారాంపల్లి శాఖ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నరసింహ స్వామి అన్నారు.మంగళవారం నస్పూర్ పట్టణంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు సీతారాంపల్లి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.నేటి సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తూ పురుషులకు దీటుగా రాణిస్తున్నారని తెలిపారు.మహిళలు ముఖ్యంగా గృహిణిలు,వ్యాపారం చేసేవారు,ఉద్యోగస్తులు గా మూడు రకాలుగా ఉంటారని తెలిపారు. గృహిణులు ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ, విలాసమంతమైన ఖర్చులను తగ్గించుకోవాలని సూచించారు.వ్యాపారాలు నిర్వహించే మహిళలు తమ వ్యాపారంలో వచ్చే లాభాలతో మరింత వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని,సకాలంలో రుణకిస్తులను బ్యాంకులో జమ చేయాలన్నారు. ఉద్యోగస్తులైన మహిళలు తమకు వచ్చే జీతంలో కొంత మొత్తాన్ని ఇంటి అవసరాలకు ఉపయోగించి,మిగిలిన సొమ్మును పొదుపు చేయాలన్నారు.అనంతరం రాబోయే మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు ఖాతాదారులైన మహిళలు పాల్గొన్నారు.





# బీసీ బిడ్డ పూల రవీందర్‌కు అపూర్వ మద్దతు

## గతంలో ఆరేండ్లుగా ఎలాంటి మచ్చలేకుండా ఎమ్మెల్సీగా విధులు

- బీసీ సంఘాలు, ఉద్యమకారుల నుంచి పెద్దఎత్తున తోడ్పాటు
- సమస్యలపైనా అవగాహన ఉన్న నాయకుడిగా గుర్తింపు
- వరంగల్, ఖమ్మం, నల్లగొండ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థివైపే టీచర్లు

ఆరేండ్ల పాటు మండలిలో ఎన్నోసార్లు సమస్యలు ప్రస్తావించి వాటి పరిష్కారానికి కృషిచేసినవారిలో ముందుండే వ్యక్తి పూల రవీందర్..! టీచర్ల ప్రతినిధిగా ఎలాంటి మచ్చలేకుండా బాధ్యతల్లో కొనసాగిన ఆయన తాజాగా వరంగల్, ఖమ్మం, నల్లగొండ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉండటంతో అందరి చూపు అటువైపే మళ్లింది. అందరికి ఆత్మీయునిగా, అందరి నోళ్లలో నాలుకగా మెదిలిన ఆయనకు ఈ ఎన్నికల్లో మద్దతు భారీగానే వస్తోంది. పోటీ ఉన్నప్పటికీ గెలుపు బాటలో పూల రవీందర్ ముందంజలో ఉన్నట్టు ఉపాధ్యాయ, అధ్యాపకుల నుంచి వినబడుతోంది. అనేక ఉద్యోగ ఉపాధ్యా సంఘాలు, బీసీ సంఘాలు కూడా మద్దతు ప్రకటించడంతో విజయం నల్లేరు మీద నడకేనని మేధావులు అభిప్రాయపడుతున్నారు.

**వరంగల్/నల్లగొండ, ఫిబ్రవరి 25 (జనంసాక్షి)**

వరంగల్, ఖమ్మం, నల్లగొండ, టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో ప్రశాంతంగా ఎన్నికల ప్రచారం ముగిసింది. ఈ స్థానంలో 19 మంది పోటీలో ఉన్నా.. నలుగురు అభ్యర్థుల మధ్య ప్రధాన పోటీ నెలకొన్నది. దీంట్లో బీసీ బిడ్డ, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ గెలుపుబాటలో ఉన్నట్టు టీచర్లలో ప్రచారం జరుగుతోంది. గతంలా ఆరేండ్ల పాటు మండలిలో ఎన్నోసార్లు సమస్యలు ప్రస్తావించి వాటి పరిష్కారానికి కృషిచేసిన వారిలో ముందున్న వ్యక్తి పూల రవీందర్. టీచర్ల ప్రతినిధిగా ఎలాంటి మచ్చలేకుండా బాధ్యతల్లో కొనసాగిన ఆయన తాజాగా వరంగల్, ఖమ్మం, నల్లగొండ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉండటంతో అందరి చూపు అటువైపే మళ్లింది. అందరికి ఆత్మీయునిగా, అందరి నోళ్లలో నాలుకగా మెదిలిన ఆయనకు ఈ ఎన్నికల్లో మద్దతు భారీగానే వస్తోంది. పోటీ ఉన్నప్పటికీ గెలుపు బాటలో పూల రవీందర్ ముందంజలో ఉన్నట్టు ఉపాధ్యాయ, అధ్యాపకుల నుంచి వినబడుతోంది. అనేక ఉద్యోగ ఉపాధ్యా సంఘాలు, బీసీ సంఘాలు కూడా మద్దతు ప్రకటించడంతో విజయం నల్లేరు మీద నడకేనని మేధావులు అభిప్రాయపడుతున్నారు.

పీఆర్‌టీయూ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ ప్రధానంగా బీసీవాదానే నమ్ముకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. బీసీ సంఘాల మద్దతుతో బరిలో నిలిచిన ఆయనకు ఇప్పటికే టీచర్లు, బీసీ ఇతర సామాజిక వర్గాలకు చెందిన సుమారు 30 సంఘాలు మద్దతుగా నిలిచాయి. ఎమ్మెల్సీ నియోజకవర్గం పరిధిలో 25,797 ఓట్లలో 20వేల ఓట్లు బీసీ ఉపాధ్యాయ ఓటర్లవే. అయితే టీచర్ల జేఏసీ జాక్టో తరఫున ప్రస్తుతం పూల రవీందర్ పోటీ చేస్తున్నారు. ఆయనకు బీసీ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాసతో పాటు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు మద్దతు ఇవ్వడం విశేషం.! మిగతావారికి బీసీ సంఘాల నుంచి పెద్దగా మద్దతు లభించడం లేదనే చర్చ బాహాటంగానే సాగుతోంది. పలువురు బీసీ అభ్యర్థులు బరిలో ఉన్నప్పటికీ అన్నింటిపై అవగాహన ఉన్న, అనుభవం ఉన్న పూల రవీందర్‌వైపై ఉపాధ్యాయులు మొగ్గుచూపే సూచనలు కనిపిస్తున్నాయి. బీసీ వాదమే ఆయన్ను విజయం వైపు నడిపిస్తుందనే చర్చ నడుస్తోంది.





### ప్రచారం జోరు..

ఉమ్మడి మూడు జిల్లాల పరిధిలో ఆయన జాక్టో నేతలతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. స్కూళ్లు, కాలేజీల సిబ్బందితో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గతంలో ఆరేండ్లు ఎన్నో సమస్యలపై తన గళాన్ని వినిపించానని, ఇప్పుడు కూడా టీచర్లకు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత తన భుజాలపై వేసుకుంటానని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ తెలిపారు. తాను అనేక జిల్లాల్లో పాఠశాలలు, టీచర్ల సమస్యలపై అధ్యయనం చేశానని, స్కూళ్ల పరిస్థితిని గమనించానని చెప్పారు. ప్రణాళికబద్ధంగా విద్యావ్యవస్థ ప్రక్షాళనకు, ప్రభుత్వ పాఠశాలల పురోభివృద్ధికి చేస్తానని హామీనిచ్చారు. హెల్త్ కార్డులు, కనీస వేతనాలు, బీమా సౌకర్యం, పీఎఫ్, బెనిఫిట్స్ వంటి సదుపాయాల విషయంలో శాసన మండలిలో తన వాణి వినిపిస్తానని, ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఎమ్మెల్సీగా తనను ఆశీర్వదించాని కోరారు.








# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా నీటి సరఫరా జరగాలి

- **క్షేత్ర స్థాయిలో చివరి ఇంటి వరకు నీటి సరఫరాను పరిశీలించిన కలెక్టర్**



**వరంగల్ ఎంజీఎం, ఫిబ్రవరి 25(జనంసాక్షి):** వేసవిలో నీటి ఎద్దడి లేకుండా నీటి సరఫరా జరగాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అధికారులను ఆదేశించారు.వరంగల్ పరిధి 34 వ డివిజన్ శివ నగర్ లో మంగళవారం బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అదనపు కలెక్టర్ సంధ్య రాణి తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి చివరి ఇంటి వరకు నీటి సరఫరా జరుగుతున్న తీరును కలెక్టర్ స్థానికులను నేరుగా అడిగి తెలుసుకొని నీటి సరఫరాను పరిశీలించి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణ పనుల కారణం గా చివరి పాయింట్(టైయిల్ ఎండ్) వరకు నీటి సరఫరా లో కొంత అంతరాయం జరిగినప్పటికీ స్థానికుల అవసరాల మేరకు బల్దియా నుండి నీటి ట్యాంకర్ ల ద్వారా నీటిని సరఫరా చేయడం జరిగిందని ఇటీవల స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణ పనులు పూర్తి కావడం జరిగిన నేపథ్యం లో నీటి సరఫరా ను పునరుద్ధరణ చేయడం జరిగిందని ప్రస్తుత నీటి సరఫరా తీరు పై ఎప్పటికపుడు అధికారులను అడిగి తెలుసుకోవడం జరుగుతున్నదని కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే అన్నారు. స్థానికంగా ఉన్న టైయిల్ ఎండ్ ప్రజలతో కలెక్టర్ నేరుగా మాట్లాడిన నేపథ్యం లో గతంలో నీటి సరఫరాలో సమస్య ఉండేదని,ప్రస్తుతం నీటి సరఫరా బాగుందని స్థానికులు రాజమణి, సక్కుబాయి లు హర్షం వ్యక్తం చేశారు.ప్రతి రోజు వాటర్ సప్లై పర్యవేక్షిస్తున్న బల్దియా ఏఈ హరి కుమార్ నీటి సరఫరా జరుగుతున్న తీరు పై వాకబు చేయడం పట్ల ఏఈ ని ప్రశంసిసచారు.ఈ సందర్భం గా స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించి ఇట్టి పనులు పూర్తి కానున్నాయని తద్వారా శివ నగర్ ప్రాంతం లో వేసవి కాలం లో నీటి సరఫరా కు ఎలాంటి ఇబ్బందులు ఉండవని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.అంతకు ముందు దేశాయి పేట లో బల్దియా చే నిర్వహించబడుతున్న ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ లో కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి నీటి సరఫరా జరుగుతున్న తీరు తో పాటు ధర్మసాగర్ నుండి ఫిల్టర్ బెడ్‌కు ఎంత రా వాటర్ చేరుతుంది. నీటి శుద్ధీకరణ కు ఎంత నిష్పత్తిలో రసాయనాలు కలుపుతారు తదితర విషయాల్ని అధికారులు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఏం హెచ్ ఓ డా.రాజేష్, ఈఈ శ్రీనివాస్, డిఈ రాజ్ కుమార్, శానిటరీ సూపర్ వైజర్ భాస్కర్, ఏఈలు హరి కుమార్, మొజామిల్ తదితరులు పాల్గొన్నారు.



## సేఫ్టీ జాకెట్ హెల్మెట్‌లు, టూల్ కిట్స్ అందజేత

**ములుగు/వెంకటాపూర్,ఫిబ్రవరి25(జనం సాక్షి):** సమ్మర్ యాక్షన్ ప్లాన్లో భాగంగా మరియు మహాశివరాత్రి డ్యూటీస్ సందర్భంగా వెంకటాపూర్ సెక్షన్ స్టాప్ అందరికీ సేఫ్టీ జాకెట్ హెల్మెట్ మరియు టూల్ కిట్స్ ములుగు డిఈ ఆపరేషన్ పులుసం నాగేశ్వర్ రావు అందజేశారు. సమ్మర్ లో పెరిగే లోడు కు అనుగుణంగా ఓవర్ లోడ్ లు సమస్య రాకుండా, అంతరాయం లేని విద్యుత్ వినియోగదారులకు అందించాలని స్టాఫ్ నీ ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ములుగు ఏడీఈ వేణుగోపాల్, వెంకటాపూర్ ఏఈ రమేష్,సబ్ ఇంజనీర్ సాంబరాజు,లైన్ ఇన్స్పెక్టర్ రమేష్ ,లైన్మెన్ రాజేష్ సిబ్బంది పాల్గొన్నారు.



## సిద్దేశ్వరునికి ప్రత్యేక పూజలు

బచ్చన్నపేట ఫిబ్రవరి 25 ( జనం సాక్షి): బచ్చన్నపేట మండలం కొడవ టూరు గ్రామంలోని శ్రీ స్వయంభు సిద్దేశ్వర స్వామికి చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి . ఆలయ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి తో కలిసి మహా వ్యాస పూర్విక ఏకాదశ రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ నేడు జరగబోయే శివపార్వతుల కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు జరిగాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని కనులారా వీక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులతోపాటు సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ దాసరి క్రాంతి. మాజీ సర్పంచ్ గిద్దల రమేష్. నాయకులు జిల్లా సందీప్. నీల రమేష్. బొట్టు గణేష్ పాల్గొన్నారు

## మహాశివరాత్రి వేడుకలకు సిద్ధమైన శివాలయం



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 25 (జనం సాక్షి):** మహాశివరాత్రి వేడుకలకు చెన్నారావుపేట మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయం సిద్ధమైంది. నేడు బుధవారం మహాశివరాత్రి ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ వారు తగిన ఏర్పాట్లను పూర్తి చేశారు. ఉదయం ఆలయంలో సుప్రభాత సేవ, శివ అభిషేకములు, లింగోద్భవ కాలంలో శివునికి రుద్రాభిషేకం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు బిక్షమయ్య శాస్త్రి, సాయి శాస్త్రి, గణేష్ శాస్త్రిలు తెలిపారు. అలాగే రాత్రి 7:30 గంటలకు పార్వతీ పరమేశ్వరుల కల్యాణ వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## కేటీకే 8ఇంక్లైన్‌లో నల్ల బ్యాడ్జీలతో ఏఐటీయూసీ నిరసన



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి కేటీకే 8 ఇంక్లైన్ ఓసి త్రీ సిమ్2 ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 8ఇంక్లైన్ ఓసి3 యూజీ 2 సిమ్ ప్రైవేటీకరణను యాజమాన్యం వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈనెల 26న ప్రైవేటీకరణ పై భూపాలపల్లి అన్ని మైన్స్ డిపార్ట్ మెంట్ లలో నల్ల బ్యాడ్జీలు, మెమోరండాలు అందజేసి, నిరసన తెలియజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. 27న భూపాలపల్లి జిఎం కార్యాలయం ఎదుట ప్రైవేటీకరణ పై పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అనంతరం జిఎంకు మెమోరండం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నూతన గనులు ఏర్పాటు చేయకుండా ఉన్న గనులలో ప్రైవేట్ కాంట్రాక్టర్లను పనిలో దించి పనిచేస్తే సింగరేణి కే కాకుండా ప్రభుత్వా ఆదాయానికి గండి పడుతుందని అన్నారు. ఈ ప్రైవేటీకరణ వల్ల సింగరేణి లో డిపెండెంట్ ఉద్యోగాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని, ఈ ప్రైవేటీకరణ పై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తామని అందులో భాగంగానే నల్ల బ్యాడ్జీలు నిరసనలు ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని, ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం వారి విధానాన్ని మార్చుకొని 8 ఇంక్లైన్ సిమ్ 2 ను ప్రైవేటీకరణ చేయడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా వారు యాజమాన్యాన్ని కోరారు. 27 న జరిగే జీఎం కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నాకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మధుగాని విజేందర్, ఓసి త్రీ ఫిట్ సెక్రటరీ ఎస్ కృష్ణారెడ్డి, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, శీను బాబు, ఫోర్ మెన్ రాజబాబు, ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ బ్రాంచ్ మహేందర్, ఫిట్టర్ శీను, ఫిట్ కమిటీ సభ్యులు వీరయ్య, శ్రీనివాస్, శంకర్, సేఫ్టీ కమిటీ, మైన్స్ కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

## తల నీలాల కుంభకోణంపై తహసిల్దార్‌కు ఆర్ఎస్‌పి వినతి

**పర్వతగిరి ఫిబ్రవరి 25: (జనం సాక్షి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ యాకూబ్ షా వలి బాబా దర్గా లో అన్ని వర్గాలకు చెందిన భక్తులు తమ కోరికలు తీర్చాలని ఉద్దేశంతోనే తలనీలాలు సమర్పిస్తే భక్తు సమర్పించిన తలనీలాలను దర్గా అధికారులు కొంతమంది దళారులతో కుమ్మక్కై తలనీలాలను అమ్మిన కొన్న వారిపై అధికారులపై చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని ఈరోజున పర్వతగిరి తాసిల్దార్ గారికి రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధి పొందిన అన్నారం షరీఫ్ యాకోబు షావలి దర్గకు రాష్ట్రవ్యాప్తంగా కులాలకు మతాలకు అతీతంగా భక్తులు వచ్చి వారి మొక్కుకున్న కోరికలు నెరవేర్చాలనే ఉద్దేశంతో భక్తులు తలనీలాలు సమర్పించడంతో భక్తులు సమర్పించిన తలనీలాలను ప్రభుత్వ నిబంధన ప్రకారం టెండర్ వేసి తలనీలాలను వేలంపాట ద్వారా అమ్మవలసిన దర్గా అధికారులు విధులు నిర్వహిస్తూ దళారులతో కుమ్మక్కై జిల్లా అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే దర్గా అధికారులు దళారులతో కుమ్మక్కై 60 లక్షల రూపాయలను కాజేసిన వారిని ఇంతవరకు గుర్తించకుండా కాలయాపన చేయడమే కాకుండా తలనీలాల కుంభకోణాన్ని నీరు కార్చే ప్రయత్నం జరుగుతున్నాయని ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు ఇప్పటికైనా సంబంధిత వరంగల్ జిల్లా కలెక్టర్ గారు జోక్యం చేసుకొని ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా తలనీలాలు అమ్మిన వారిని ఉన్న వారిని వెంటనే గుర్తించి వారిపై చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి ఇలాంటి సంఘటనలు వరంగల్ జిల్లాలో పునరువృతం కాకుండా చూడవలసిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని ఆయన గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో కన్నె రాజు పాల్గొన్నారు

## భూమాత రైతు సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా వక్కల రాజు



**స్టేషన్ ఘన్పూర్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** భూమాత రైతు సంక్షేమ సంఘం స్టేషన్ ఘన్పూర్ మండల అధ్యక్షుడిగా మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన వక్కల రాజును నియమించామని భూమాత రైతు సంక్షేమ సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు దేవి తిరుపతి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమించబడిన భూమాత రైతు సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు వక్కల రాజు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న రైతు సంక్షేమ పథకాలు రైతులందరికీ అందేలా కృషి చేస్తామని అన్నారు. రైతులు ఎదుర్కొం టున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య ల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రభుత్వ పథకాలపై ఎప్పటికప్పుడు రైతుల కు అవగాహన కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.తనకి అవకాశం కల్పించిన జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వడ్లూరి మౌనికకు సన్మానం



**స్టేషన్ ఘన్పూర్, ఫిబ్రవరి 25 , (జనం సాక్షి) :** జనగామ జిల్లా నుండి అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం చేయించిన మండల కేంద్రానికి చెందిన మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి మౌనిక ను అఖిలభారత జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు శాలువాతో ఘనంగా సన్మానించారు. అఖిలభారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా ఇటీవల హైదరాబాద్ కు విచ్చేసిన సందర్భం గా గాంధీభవన్ లో ఏర్పాటు చేసిన మహిళా కాంగ్రెస్ సమావేశానంతరం సభ్యత్వ నమోదు చేసినవారిని సన్మానించడం జరిగింది.అందులో భాగంగా జనగాం జిల్లా నుండి అత్యధికంగా సభ్యత్వ నమోదు చేయిం చిన రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి మౌనికను జాతీయ మహిళా అధ్యక్షురాలు అల్కా లాంబా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావులు సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వడ్లూరి మౌనిక మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎల్లవేళల కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా పనిచేస్తానని అన్నారు.

# జర్నలిస్టుల దాడుల కమిటీ పునరుద్ధరణకు సహకరిస్తా...

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- టీఎస్‌జేయు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు 5 లక్షల ప్రమాద బీమా పత్రాలు అందజేత..



**ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 25(జనంసాక్షి) :** జర్నలిస్టులపై దాడులకు సంబంధించిన కమిటీని త్వరలో పునరుద్ధరిస్తానని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో యూనియన్ అంద చేస్తున్న ఉచిత ప్రమాద బీమా పత్రాలను ములుగు జిల్లా సభ్యులకు ఈరోజు కలెక్టర్ అందచేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ నీ కలిసి జర్నలిస్టుల దాడుల కమిటీనీ పునరుద్ధరించాలని వినతి పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారు ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం పట్ల తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ నాయకులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ, జర్నలిస్టులకు గల సమస్యలను, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ నీ కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ములుగు జిల్లా అధ్యక్షులు చల్లగురుగుల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ రంజిత్, గౌరవ అధ్యక్షులు పడమటింటి నగేష్,ఉపాధ్యక్షుడు నాగపూరి హరినాథ్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కంచర్ల రాజు, ఈసీ మెంబర్లు కవ్వంపల్లి అనిల్ కుమార్, సంపంగి సాంబరాజు, గంధ్రత్ విజయకుమార్, పెండెం భిక్షపతి, చల్లూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి కడియం పరామర్శ

**స్టేషన్ ఘన్పూర్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** చిల్పూర్ మండలంలోని శ్రీపతిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కావటి మల్లయ్య మృతి చెందడం జరిగింది. మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంగళవారం గ్రామానికి చేరుకొని మల్లయ్య పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యు లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట నాయకులు బొమ్మిశెట్టి బాలరాజు, మామిడాల లింగా రెడ్డి, గడ్డమీది సురేష్, కొయ్యడ రామదాసు, మారబో యిన ఎల్లయ్య, డాక్టర్ గుర్రం వెంకటేశ్వర్లు, రంగు రమేష్, రాజు, స్థానిక ప్రజా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసిల్దార్

**నల్లబెల్లి, ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** ఈనెల 27న వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనుండగా మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని తహసిల్దార్ ముప్పు కృష్ణ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రం వద్ద జరుగుతున్న ఏర్పాట్లు పరిశీలించారు.

## జాతీయ నాణ్యత ప్రమాణాల వర్చువల్ అసెస్మెంట్ పరిశీలన



**ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 25(జనంసాక్షి) :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు ములుగు మండలంలోని రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ జాకారంలో జరుగుతున్న, జాతీయ నాణ్యత ప్రమాణాల వర్చువల్ అసెస్మెంట్ కార్యక్రమాన్ని సందర్శించినారు. జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికేషన్ పొందడం వలన, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు తో పాటు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం సదుపాయాలు మౌలిక వసతులు, మెరుగవుతాయని తెలిపారు. దాని ద్వారా ప్రజలకు నాణ్యత తో తో కూడిన వైద్య సేవలు అందుతాయని వైద్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఉపవైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్, జిల్లా అసంక్రమక వ్యాధుల నియంత్రణాధికారి డాక్టర్ పవన్ కుమార్, జిల్లా తల్లి ఆరోగ్యము మరియు పోషణ కార్యక్రమం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రసాద్, డాక్టర్ నాగ అనేశ్, డెమో సంపత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్స్ సంజీవరావు, సాంబయ్య, డిపిఓ చిరంజీవి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృత్యమేళా



**మరిపెడ ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** మరిపెడ పాఠశాలలో, మరిపెడ పాఠశాల సముదాయ సమావేశంలో ఘనంగా కృత్యమెళా సోమవారం నిర్వహించారు. ఈ ప్రదర్శన కార్యక్రమాన్ని మరిపెడ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏర్వ అనంతరావు రిబ్బన్ కటింగ్ చేసి ఆవిష్కరించి ఈ మేళాలో పాఠశాల సముదాయంలోని 18 పాఠశాలలు పాల్గొనడం జరిగింది. తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం విషయాలలో బోధన అభ్యసన సామాగ్రిని ప్రదర్శించడం జరిగింది. ఈ సమావేశంలో రిసోర్స్ పర్సన్లు వెంకన్న, శ్రీనివాస్ మరియు న్యాయ నిర్ణీతలు ఆంగ్లంలో బయగాని రామ్మోహన్, తెలుగు మంజుశ్రీ, గణితం బాబురావు, పరిసరాల విజ్ఞానం జనార్ధన చారి వ్యవహరించారు. ఇందులో డక్న తండా అత్యధికంగా బహుమతులు సాధించారు.

## ఫర్టిలైజర్ షాపుల తనిఖీ



**పాలకుర్తి, ఫిబ్రవరి 25(జనం సాక్షి) :** మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులను తహసీల్దార్ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి శరత్ చంద్ర తో కలిసి మంగళవారం సందర్శించి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పలు ఫర్టిలైజర్ షాపులతో పాటు రైతు సేవా సహకార సంఘం గోదాంను కూడా పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్, షాపుల్లో ఉన్న పెస్టిసైడ్, యూరియా రిజిస్టర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాకేష్, ఉన్నారు.

## అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి

- మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య



**కాటారం, ఫిబ్రవరి 25 ( జనం సాక్షి):** ఎంఎల్ సీ ఎన్నికల్లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎంపీపీల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య కోరారు. ఉమ్మడి కరీంనగర్ -ఆదిలాబాద్ -నిజామాబాద్ -మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని శాసనసభ నియోజకవర్గ పరిధిలోని కాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రచారం చేసారు. కుమార్ యాదవ్, బీరెల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చీమల సందీప్ సారధ్యంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఊరూరా తిరుగుతూ ఎమ్మెల్సీ ఎన్నికల లో నరేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని విస్తృతంగా ప్రచారం చేపట్టారు. శంకరంపల్లిలో మాజీ సర్పంచ్ అంగజాల అశోక్ నేతృత్వంలో ఇంటింటికి తిరిగి, కరపత్రాలను పంచి ఓటర్లను అభ్యర్థించారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**మరిపెడ ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** మరిపెడ మున్సిపల్ కేంద్రంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం లో మంగళవార ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ పాఠశాల ఉపాధ్యాయులు మంగీలాల్ లింగాల మహేష్ గౌడ్, వెంకటేశ్వరరావు, సందీప్,కవిత,ఆదిలక్ష్మి,సారిక పాల్గొనగా స్వయం పరిపాలన దినోత్సవంలో విధ్యార్థులు జిల్లా విద్యాశాఖ అధికారిగా శ్రీనాథ్, మండల విద్యాశాఖ అధికారిగా అనన్య, ప్రధానోపాధ్యాయినిగా కళానిధి,ఉపాధ్యాయుని నీ, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**శాయంపేట, ఫిబ్రవరి 25 (జనం సాక్షి):** మండలంలోని నేరేడుపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్నారు.

## ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసిన సహకార సంఘాలు

- పాత విధానాన్నే కొనసాగించాలని కలెక్టర్ కి వినతి..



**నూగూర్ వెంకటాపురం ఫిబ్రవరి 25(జనం సాక్షి ):** ప్రభుత్వం తెస్తున్న నూతన ఇసుక పాలసీ లో షెడ్యూల్ చట్టాలకు లోబడి ఉండాలని పరస్పర గిరిజన సహకార సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మంగళవారం ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు,ముర్రం రాజేష్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆదివాసీ ఇసుక సొసైటీ అసోసియేషన్ నాయకులు ముర్రం రామలక్ష్మి, వాసం రజిని, సభక కుమారి, పద్మ, అన్ని సంఘాల సభ్యులు కలెక్టర్ దివాకర టి ఎస్ ని మంగళవారం కలెక్టర్ కార్యాలయం లో కలిశారు. పాత ఇసుక పాలసి ని కొనసాగించాలని కలెక్టర్ కి వారు వినతిపత్రం అందజేశారు. కొత్త విధానం లో కాంట్రాక్టర్ ని తెస్తే ఆదివాసీ ఇసుక సొసైటీ లు నిర్వీర్యం అవుతాయని నాయకులు తెలిపారు. ఆదివాసీ సంఘాలకు మైనింగ్ నిర్వహణ ఇవ్వడం కారణంగా ఆదివాసీలు ఆర్థికంగా బలోపేతం అవుతారని వివరించారు. సీనరేజ్ నిధులను డి.ఎం.ఎఫ్. టి కి కేటాయించడం సరికాదన్నారు. మైనింగ్ జరిగే ప్రభావిత ప్రాంతాల లో అభివృద్ధి నిలిచిందన్నారు. సీనరేజ్ నిధులను స్థానిక గ్రామపంచాయతీ లకు కేటాయించాలని పేర్కొన్నారు.కలెక్టర్ దివాకర టి ఎస్ స్పందిస్తూ షెడ్యూల్ ప్రాంతం లో ఇసుక విధానం లో ఎటువంటి మార్పులు ఉండక పోవచ్చు అన్నారు. గిరిజన చట్టాలకు అనుగుణంగానే ఉంటుందని సొసైటీ సభ్యులకు వివరించారు. వినతిపత్రాన్ని ప్రభుత్వానికి సిఫారస్సు చేస్తానని తెలిపారు. గిరిజన చట్టాలకు ఎటువంటి విఘాతం కలగదు అన్నారు.డీసీఎస్ఓ సర్ధార్ సింగ్ కలిసి వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వానికి వెంకటాపురం, వాజేడు మండలాలకు చెందిన రెండు వందలమంది ఇసుక సొసైటీ సభ్యులు పాల్గొన్నారు..

## శివరాత్రి సందర్భంగా రామప్పకు బస్సులు

- డిపో మేనేజర్ జోత్స్న

**ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 25(జనంసాక్షి) :** 26 బుధవారం రోజున శివరాత్రి పండుగ సందర్భంగా భక్తులకు టీజీఎస్ ఆర్టీసీ రామప్పకు బస్సు సౌకర్యాలను హనుమకొండ నుండి రామప్పకు ఉదయం 6.30 గంటల నుండి ప్రతి గంటకు ఒక బస్సును, అలాగే ములుగు నుండి రామప్పకు మధ్యాహ్నం 14.30 నుండి, 15 నిమిషాలకు ఒక బస్సును ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా డిపో మేనేజర్ జ్యోత్స్న తెలిపారు. అంతే కాకుండా భక్తుల రద్దీని బట్టి మరిన్ని బస్సులను నడుపడానికి సిద్ధముగా ఉన్నట్టు తెలియ జేశారు.

# రైతులు ధర్నా చేస్తే పార్టీలకు రుద్దడం సరికాదు

● బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు



**కొత్తగూడ ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని బి ఆర్ ఎస్ పార్టీ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు మాట్లాడుతూ రైతులు స్వచ్ఛందంగా వెళ్లి వారికి ఉన్న విద్యుత్ సమస్యను అధికారులను నిలదీసి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా చేశారని అన్నారు. బి ఆర్ఎస్ పార్టీకి ధర్నాకు ఎలాంటి సంబంధం లేదని కావాలనే కాంగ్రెస్ పార్టీ బి ఆర్ఎస్ పై తప్పుడు ప్రచారం చేసిందని అన్నారు. ఆ ధర్నాలో అన్ని పార్టీల రైతులు ఉన్నారని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని ప్రజల బాగోకులు చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీకి ఉంటుందని ప్రజలకు కావలసిన సాగు నీటి తాగు నీటి వసతులను గ్రామ స్థాయిలో తెలుసుకొని అలాంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సిన బాధ్యత వారిపై ఉందని గుర్తుచేశారు. ఈ ప్రాంత అభివృద్ధికి బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అడ్డు కాదని ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన బాధ్యత మంత్రి సీతక్క పై ఉందని గుర్తుచేశారు. ఎండలు మండిపోతుండడంతో భూగర్భ జలాలు పూర్తిగా ఎండిపోతున్నాయని బోర్లు శాశ్వత పరిష్కారం కాదని రైతులు పూర్తిగా నష్టపోతారని రైతులను దృష్టిలో ఉంచుకొని పాకాల రిజర్వాయర్ను ఏర్పాటు చేసి ఎత్తిపోతల పథకం ద్వారా ఈ రెండు మండలాలకు గొలుసు కట్టు విధానం ద్వారా నీరు అందించాలని తద్వారా రైతులు రెండు పంటలు పండించుకొని జీవిస్తారు. మండలం సస్యశ్యామలంగా ఉంటుందని ప్రాంతం సస్యశ్యామలం కోసం బి ఆర్ఎస్ పార్టీ ఎప్పుడైనా ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ బి ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలకు ఘనంగా సన్మానం



**చిట్యాల ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** మండల కేంద్రానికి చెందిన చిట్యాల మార్కెట్ కమిటీ చైర్పన్, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవిని హైదరాబాద్ గాంధీభవన్ లో మంగళవారం ఏఐసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలాంబా, ఏఐఎంసి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఇంచార్జి కమలాక్షి శాలువాతో ఘనంగా సన్మానించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మహిళా సభ్యత్వం అధిక సంఖ్యలో చేయించి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచినందుకుగాను సత్కరించారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికి భవిష్యత్తులో అరుదైన అవకాశం కల్పించేలా తన వంతు సహకారం ఉంటుందని ఏఐసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలంబ, ఏఐఎంసీ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ కమలాక్షి తెలిపారు.

## పార్కింగ్ స్థలాల పరిశీలన



**గణపురం, ఫిబ్రవరి 25 ( జనం సాక్షి):** మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళులో మహాశివరాత్రి పర్వదిన శివపార్వతుల కళ్యాణం సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలలో పార్కింగ్ స్థలాలను ఎస్సై రేఖ అశోక్ మంగళవారం పరిశీలించారు. శివ పార్వతుల కళ్యాణాన్ని వీక్షించేందుకు వస్తున్న భక్తులు చెల్పూర్ నుండి ధర్మారావుపేట మీదుగా వచ్చే వాహనాలు ఐకెపి సెంటర్ లో ద్విచక్ర వాహనాలు కార్లు పార్కింగ్ చేయాలని తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**చిట్యాల ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** ఇటీవల మండలంలోని చల్లగరిగ గ్రామ కాంగ్రెస్ పార్టీ నేత దూదిపాల రాజు రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## ఎంజెపి పాఠశాలను సందర్శించిన ఆర్డీవో

**శాయంపేట ,ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** ఎం జె పి పాఠశాల లో పదవ తరగతి విద్యార్థులకు రాబోయే వార్షిక పరీక్షల్లో వారు చదువ వలసిన పద్ధతులను, టైం ప్రకారం సబ్జెక్టులు ఏ విధంగా చదువుకోవాలనే విషయాల పై పరకాల ఆర్డీవో విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు . అలాగే త్వరలో జరగబోయే టీచర్స్ ఎమ్మెల్సీఎన్నికల దృష్ట్యా శాయంపేట ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో ఉన్న బూత్ నెంబర్ 31ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సత్యనారాయణ, ఎంపీడీవో పనీంద్ర,ఎంఈఓ బిక్షపతి, పంచాయతీ కార్యదర్శి రత్నాకర్ పాల్గొన్నారు.



## నరేందర్ రెడ్డిని ఓడించండి : ప్రజా సంఘాల డిమాండ్



**కాటారం ఫిబ్రవరి 25(జనం సాక్షి) :** కాటారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు దయ్యం పోచయ్య మాట్లాడుతూ కరీంనగర్ నిజామాబాద్ మెదక్ ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డిని ఓడించాలని ప్రజాసంఘాలు పిలుపునిచ్చారు. నరేందర్ రెడ్డి అనే ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత తెలంగాణ. ఆంధ్ర ప్రదేశ్. వ్యాప్తంగా సుమారుగా 60, బ్రాంచీలను నడిపిస్తున్నాడు. అందులో చదువుకున్నటువంటి విద్యార్థిని విద్యార్థులను ఫీజుల పేరుతో అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నాడు . కేవలం తన వ్యాపారమైన విద్యా సంస్థలను అభివృద్ధి చేసుకోవడానికి తప్ప నిరుద్యోగుల సమస్యల మీద కనీస అవగాహన లేనటువంటి వ్యక్తి నరేందర్ రెడ్డి ఈయన ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిస్తే గతంలో గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీగా గెలిచిన పల్లా రాజేశ్వర్ రెడ్డి తన విద్యాసంస్థల్ని అభివృద్ధి చేసుకోవడంలో దృష్టి పెట్టినట్టుగా నరేందర్ రెడ్డి కూడా ఈసారి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీగా గెలిస్తే తన విద్యా సంస్థల అభివృద్ధి కోసమే పని చేస్తాడు. తప్ప గ్రాడ్యుయేట్స్ గురించి కౌన్సిల్లో ఎలాంటి ప్రస్తావన తీసుకురాదని అందుకోసం గ్రాడ్యుయేట్స్ వ్యక్తులుగా ఆలోచించి తమ ఓటు హక్కును మంచి వ్యక్తికి వేసి నరేందర్ రెడ్డిని ఓడించాలని ప్రజాసంఘాల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు. అక్కల బాపు. పీక కిరణ్. అయితే బాపు పాల్గొన్నారు.

## రాజశేఖర్ మృతి మెపా నివాళి



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 25 (జనం సాక్షి):** మండలంలోని ముగ్దుంపురం గ్రామానికి చెందిన చింతకాయల రాజశేఖర్ అనారోగ్య కారణాలు ఆర్థిక రీత్యా మంగళవారం మృతి చెందారు. మృతుడు రాజశేఖర్ కు భార్య సౌజన్య, పిల్లలు అభిరామ్, సిరిలు ఉన్నారు. వారు రోదిస్తున్న తీరు పలువురి కంటతడి పెట్టించాయి. రాజశేఖర్ కు ఉండడానికి ఇల్లు లేక ముదిరాజ్ సంఘం భవనంలోనే గత కొన్ని రోజులుగా తలదాచుకుంటున్న విషయం అందరికీ బాధ కలిగిస్తుంది. విషయం తెలుసుకున్న మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, నర్సంపేట డివిజన్ అధ్యక్షులు పెంద్యాల యాదగిరి ఆధ్వర్యంలో మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తండ్రి మల్లయ్య చనిపోయి సంవత్సరం గడిచిన రోజే రాజశేఖర్ మరణించడం బాధాకరం. వీరి కుటుంబానికి ఆర్థిక చేయూతని వ్వాలని మెపా ముదిరాజ్ పెద్దలను వేడుకుంటుంది. నివాళు లర్పించిన వారిలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు, సింగారపు రామకృష్ణ, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంద్యాల కృష్ణ, నర్సంపేట డివిజన్ అధ్యక్షులు పెంద్యాల యాదగిరి, ముదిరాజ్ డివిజన్ నాయకులు పెంద్యాల సదానందం, పెంద్యాల ప్రభాకర్, స్థానిక పెద్దమనుషులు కోల భాస్కర్, రాజకుమార్ లతో పాటు కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తి చెంది విద్యార్థి ఆత్మహత్య...

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 25 (జనం సాక్షి):** జీవితంపై విరక్తి చెంది విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు, గ్రామస్తుల కథనం ప్రకారం... ఇదే గ్రామానికి చెందిన పల్లకొండ లాల్ ప్రసాద్ (24) ఇంటర్మీడియట్, ఐటిఐ చదివాడు. ఇంటర్మీడియట్, ఐటిఐ లో ఫెయిల్ అయ్యాడు. అప్పటినుండి మనోవేదనకు గురవుతూ అందరూ ఉద్యోగాలు చేస్తున్నారు నేను మాత్రమే ఇంటర్మీడియట్, ఐటిఐలో ఫెయిల్ అయ్యి ఇంటి వద్ద ఉంటున్నానని ఎప్పటికీ బాధపడుతూ మనోవేదన అలాగే నా పరిస్థితి ఇంతేనేమోనని బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఆదివారం మధ్యాహ్నం గ్రామ శివారులోని వట్టె రాజు రెడ్డి వ్యవసాయ బావి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసుకున్నాడు. వెంటనే చుట్టుపక్కల వారు గమనించి కుటుంబ సభ్యులకు తెలపడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నర్సంపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. మృతుడి తండ్రి పల్లకొండ సారయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి తెలిపారు.



## పాపయ్యపేటలో స్వయం పరిపాలన దినోత్సవం

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 25 (జనం సాక్షి):** పాపయ్యపేట జిల్లా పరిషత్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు తరగతి గదుల్లో విద్యా బోధన అందించిన తీరు పలువురిని ఆకట్టుకుంది. డీఈవోగా గణేష్, అసిస్టెంట్ గా సాయిచరణ్, ప్రధానోపాధ్యాయులుగా మానస, ఉపాధ్యాయులుగా తన్వేష్, హర్షిత, అక్షిత, సంజయ్, మౌనిక, ఆణిముత్యం, అఖిల్, ఐశ్వర్య, ప్రేమ్ చంద్, శ్రీకాంత్, సిద్దు, నాగరాజు, మణికంఠలు వ్యవహరించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల వెంకటరమణ, బిక్షపతి, కృష్ణమూర్తి, షాహిదా, శ్రీనివాస్, మధుబాబు, పిఈటి నరసింహరాములు, తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారాయి కేసులో బైండోవర్ ఉల్లంఘన

● యాబై వేల జరిమానా విధింపు: ఎక్సైజ్ సిఐ ఎన్.బిక్షపతి

**కొత్తగూడ ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని పొగుళ్లపల్లి కి చెందిన బైరబోయిన రాములు నాటు సారా అమ్ముతూ పట్టుకోవడంతో బైండ్ ఓవర్ ఉల్లంఘన కారణంగా సదర్ వ్యక్తికి ఇంచార్జ్ తహసిల్దార్ బి పద్మావతి యాభై వేల రూపాయలు జరిమానా విధించడంతో బైరబోయిన రాములు యాభై వేల రూపాయలు చెల్లించడం జరిగిందని ఎక్సైజ్ సిఐ బిక్షపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ ఎస్ రాజేశ్వరి, హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య, కానిస్టేబుల్ సుధాకర్, నందకిషోర్, సాయి రామ్, జటోత్ కిషోర్లు పాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తున్న వ్యక్తుల అరెస్ట్

**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** నిషేధిత గంజాయి సేవిస్తున్న గంజాయి కలిగి ఉన్న వ్యక్తులను ఇంతేజారుగాని పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం ఉదయం 8:30 గంటలకు వరంగల్ కాశిబుగ్గలోని శాంతినగర్ చెరువు కట్టమీద మాలోదియా వెంకటేష్, ఆడెపు హరీష్, ఇందర్ సింగ్ రాజు పురోహిత్, శ్రవణ్ కుమార్ రాజ్ పురోహిత్ పట్టుబడ్డారు. మొదటి వ్యక్తి గంజాయి సేవిస్తూ, అమ్ముతూ ఉండగా మిగతా ముగ్గురు మొదటి వ్యక్తి వద్ద ఒక్కొక్కరు 100 గ్రాముల చొప్పున కొని సేవించడానికి ఉండగా ఇంతలో పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న ఇంత జార్గం పోలీసులు అట్టి నలుగురిని గమనించి వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి ఇద్దరు పంచుల సమక్షంలో 1 కేజీ గంజాయి (25వేల రూపాయల విలువ కలిగినది), రెండు బైకులు, 4 మొబైల్ ఫోన్స్ మరియు 17500/- నగదు స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసి వారిని జ్యుడిషియల్ రిమాండ్ కు తరలించారు.